



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక :127 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి గురువారం 21 మే 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :127 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI THU 21 MAY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur







రోడ్డు పక్కన తాటి ముంజలను ఆస్వాదించిన

## చంద్రబాబు, భువనేశ్వరి..

- కుప్పం పర్యటనకు వెళ్లిన చంద్రబాబు, భువనేశ్వరి
- తాటి ముంజలు అమ్ముతున్న వ్యక్తుల వద్ద ఆగిన చంద్రబాబు దంపతుల వాహనం
- సాక్షాత్తు సీఎం తన వద్దకు రావడంతో ఆనందంలో మునిగిపోయిన తాటి ముంజలు అమ్ముతున్న వ్యక్తులు
- కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన తాటి ముంజలు అంటూ సీఎం ట్వీట్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి గ్రామీణ జీవనశైలికి, సామాన్య ప్రజలకు తాము ఎంత దగ్గరో నిరూపించే ఒక అరుదైన, ఆహ్లాదకరమైన క్షణాన్ని పంచుకున్నారు.



- మిగతా 7లో



ఈ నెల 27, 28 తేదీల్లో

## 'హైబ్రిడ్' పద్ధతిలో టీడీపీ మహానాడు

- ఇప్పటివరకు 37 మహానాడులు విజయవంతంగా జరిగాయన్న సోమిరెడ్డి
- మోదీ పిలుపు మేరకు వర్చువల్, ఫిజికల్ పద్ధతిలో మహానాడు
- ఏపీకి చెందిన 13, తెలంగాణకు చెందిన 4 తీర్మానాలు

- మిగతా 7లో






ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో

## నమ్మకం కలిగించండి

- బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
- డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేశ్

ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే

- మిగతా 7లో



## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత

- తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక

- మిగతా 7లో

## టెట్రా ప్యాక్‌లలోని వోడ్కాపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

- టెట్రా ప్యాక్‌లు సాచెట్లలో మద్యం అమ్మకాలను నిషేధించాలని పిటిషన్
- పిటిషన్ దాఖలు చేసిన కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ సంస్థ
- పండ్ల రసాలను పోలి ఉండి తప్పుదారి పట్టేంచేలా ఉందన్న పిటిషనర్

- మిగతా 7లో



## వరంగల్ జంట హత్యల కేసు.. నిందితుడికి మరణశిక్ష



- 2024 జూలై 10న జంట హత్యలు
- చెన్నారావుపేట మండలం చింతల తండాలో ఘటన
- హంతకుడు మరణించేంత వరకు ఉరి తీయాలని తీర్పు వెలువరించిన జడ్జి

- మిగతా 7లో



## ఎడిటర్ వ్యూ

# మిత్రపక్షాల మధ్య సీట్ల లెక్కలు


వచ్చే నెల జరగనున్న నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అమితాసక్తిని రేకెత్తిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమికి అసెంబ్లీలో ఉన్న తిరుగులేని బలంతో, ఈ నాలుగు స్థానాలూ ఏకగ్రీవంగా కూటమి ఖాతాలోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. అందుకే అభ్యర్థుల ఎంపిక, మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలపై ఇప్పుడు చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యులు---ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, మరియు పరిమల్ నత్వానీల పదవీ కాలం జూన్ 21, 2026తో ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ నాలుగు స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న సుమారు 164 మంది ఎమ్మెల్యేల బలంతో, ఒక్కో స్థానానికి అవసరమైన కోటా ఓట్లు సులభంగా లభిస్తాయి. దీంతో విపక్ష వైఎస్సార్‌సీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కూడా లేని పరిస్థితి నెలకొంది. ఈ నాలుగు స్థానాల్లో సీట్ల పంపకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అగ్రనాయకత్వం మధ్య ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగినట్లు సమాచారం. అందుతున్న సంకేతాల ప్రకారం.. నాలుగు స్థానాల్లో రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ తన వద్దే ఉంచుకుని, ఒకటి జనసేన కు, మరొకటి బీజేపీ కి కేటాయించే అవకాశం ఉంది. జాతీయ రాజకీయాల్లో బీజేపీకి మద్దతుగా ఉండటంతో పాటు, రాష్ట్రంలో జనసేన త్యాగాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీజేపీకి కేటాయించే ఒక స్థానంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. తమిళనాడులో పార్టీని బలోపేతం చేసేందుకు, ఫైర్ బ్రాండ్ నేత కె. అన్నామలై ని ఏపీ నుంచి రాజ్యసభకు పంపాలని బీజేపీ హైకమాండ్ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను పార్లమెంటుకు పంపడం ద్వారా 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మైలేజీ వస్తుందని ఢిల్లీ పెద్దల వ్యూహం. ఒకవేళ అన్నామలై కాకపోతే, రాష్ట్రానికి చెందిన కీలక నేత లేదా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న ఎవరైనా ఒకరికి ఈ అవకాశం దక్కవచ్చు.

జనసేన పార్టీకి దక్కే ఒక సీటు కోసం పార్టీలో గట్టి పోటీ నెలకొంది. పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితులు లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది. పార్టీ కోసం ఆర్థికంగా , నైతికంగా అండగా నిలిచినందున ఆయనకు ఈ అవకాశం దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్ ఈ విషయంలో సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి దక్కే రెండు స్థానాల కోసం ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన సీనియర్ నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన వారు, కీలకమైన సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం పాటించాలని టీడీపీ యోచిస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటంతో, వారు అభ్యర్థిని నిలబెట్టే సాహసం చేయడం లేదు. దీంతో కూటమి ప్రకటించే నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలే 99 శాతం ఉన్నాయి. వచ్చే నెలలో నోటిఫికేషన్ వెలువడగానే ఈ ఉత్కంఠకు తెరపడనుంది. మొత్తం మీద ఈ రాజ్యసభ ఎన్నికలు కూటమిలోని మూడు పార్టీల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఉండబోతున్నాయి.

# “అంతా చైతన్యమే..?”

**ఎడిటర్, పెన్ పవర్ । తాడేపల్లిగూడెం**

తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్...
బయటకు చూస్తే సాధారణ ప్రభుత్వ కార్యాలయం...
లోపల చూస్తే చట్టం అమలు చేసే వ్యవస్థ...
కానీ...
స్థానికుల్లో మాత్రం మరో కథ నడుస్తోంది.
ఆ కథలో ఇప్పుడు కొత్తగా వినిపిస్తున్న పేరు---
“చైతన్యం...”
ప్రతి వ్యక్తి జీవితంలో ఒక నమ్మకమైన వ్యక్తి ఉంటాడు.
మన భాషలో అతడిని “రైట్ హ్యాండ్” అంటారు.
కానీ...
గూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాలనాగు -- బాదంపప్పు జోడీకి కూడా అలాంటి “చైతన్యం” ఉన్నాడని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.
ఆ చైతన్యం పేరు ఇప్పుడు స్టేషన్ చుట్టూ పెద్ద చర్చగా మారింది.
సర్టిఫైడ్ కాపీ కోసం ఐదు లక్షల డిమాండ్..?
సుమారు పది రోజుల క్రితం...
ఒక కుటుంబం విషాదంలో మునిగిపోయింది.
యాక్సిడెంట్‌లో కుటుంబ పెద్ద మృతి చెందాడు.
ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం ఎల్ఐసీ కార్యాలయానికి వెళ్లిన కుటుంబ సభ్యులకు---
“పోలీస్ స్టేషన్ నుంచి సర్టిఫైడ్ కాపీ తీసుకురండి...”
అని చెప్పారట.
ఆ బాధిత కుటుంబం తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిందట.
అక్కడ మొదలైంది అసలు కథ.
పెన్ పవర్‌కు అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం...
సదరు కుటుంబాన్ని నేరుగా కాకుండా “జనరల్” ద్వారా సంప్రదించి...
యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం సర్టిఫైడ్ కాపీ ఇవ్వడానికి అక్షరాల ఐదు లక్షలు డిమాండ్ చేశారట..!
విషాదంలో ఉన్న కుటుంబం షాక్‌కు గురైందని సమాచారం.
కానీ...
ఈ వ్యవహారం మరింత ముందుకు వెళ్లకముందే ఏసీబీ ట్రాప్ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఆ డీల్ అక్కడితో ఆగిపోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.
“చైతన్యం” -- చికెన్ వ్యర్థాల మామూళ్ల లింక్..?
ఈ కథలో మరో సంచలన కోణం బయటకు వస్తోంది.
భీమవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న కొన్ని చేపల చెరువులకు...
చికెన్ వ్యర్థాలను మేతగా ఉపయోగిస్తున్నారన్న విషయం తెలిసిందే.
నిబంధనల ప్రకారం అలాంటి వ్యర్థాలను వినియోగించడం నిషేధం అయినప్పటికీ...
వాటిని తీసుకెళ్లే వ్యాన్లపై కేసులు పెట్టకుండా...
నెలవారీ “మామూల్” వ్యవస్థ నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
స్థానికుల వాదన ప్రకారం...
ఈ మొత్తం వ్యవహారాన్ని “చైతన్యం” ముందుండి నడిపిస్తున్నాడట.
ప్రతి నెల స్టేషన్‌కు ఐదు లక్షల వసూళ్లా..?
పెన్ పవర్‌కు అందుతున్న సమాచారం ప్రకారం...
చికెన్ వ్యర్థాలు తరలించే వాహనాల నుంచి ప్రతి నెల భారీ మొత్తంలో




వసూళ్లు జరుగుతున్నాయట.

**స్థానికంగా వినిపిస్తున్న ప్రచారం ప్రకారం---**

ప్రతి నెల అక్షరాల ఐదు లక్షలు వరకు స్టేషన్‌కు చేరుతున్నాయట..!
ఈ డబ్బుల వసూళ్ల వెనుక...
ఒక బ్రోకర్ వ్యవస్థ పనిచేస్తోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.
“బంకు శ్రీను” – రింగ్ మాస్టర్..?
చికెన్ వ్యర్థాల వ్యాన్ల వ్యవహారంలో ఇప్పుడు మరో పేరు హాట్ టాపిక్‌గా మారింది.
స్థానికంగా “బంకు శ్రీను”గా పేరుగాంచిన వ్యక్తి...
ఈ మొత్తం నెలవారీ మామూళ్ల వ్యవస్థలో కీలక బ్రోకర్‌గా వ్యవహరిస్తున్నాడన్న ప్రచారం జరుగుతోంది.
వ్యాన్ల యాజమానులతో డీల్‌లు...
డబ్బుల కలెక్షన్...
స్టేషన్‌కు సమాచారం...
అన్నీ అతడి ద్వారానే జరుగుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.
మామూల్ రాకపోతే... వాహనం స్టేషన్‌లోనా..?
ఈ వ్యవహారంలో స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణలు మరింత సంచలనంగా మారుతున్నాయి.
ఒకవేళ ఏదైనా కారణంగా నెలవారీ మామూల్ రాకపోతే...
ఆ వ్యాన్‌ను తీసుకెళ్లి స్టేషన్ వద్ద నిలిపేస్తారట.
అనివార్య పరిస్థితుల్లో యాజమానులు మళ్లీ డబ్బులు చెల్లించి...
తమ వాహనాన్ని తీసుకెళ్లాల్సి వస్తుందన్న ప్రచారం జరుగుతోంది.
డెత్ కేసులు కూడా “ఆదాయ మార్గమా..?”
స్థానికుల ఆరోపణల ప్రకారం...
ఇది ఒక్క ఇన్సూరెన్స్ కేసు మాత్రమే కాదట.
డెత్ కేసుల్లో సర్టిఫైడ్ కాపీలు ఇవ్వడానికి కూడా లక్షల్లో వసూళ్లు జరిగాయన్న సమాచారం బయటకు వస్తోంది.
విషాదంలో ఉన్న కుటుంబాల బలహీనతను...
“చైతన్యం”గా మార్చుకుని డబ్బుల వేట సాగిందా..?
అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి.
క్లైమాక్స్
తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ చుట్టూ ఇప్పుడు గుసగుసలు మరింత పెరుగుతున్నాయి.
కాలనాగు...
బాదంపప్పు...
చైతన్యం...
ఈ ముగ్గురి చుట్టూ తిరుగుతున్న ఆరోపణలు ఇప్పుడు ప్రజల్లో భయాన్ని పెంచుతున్నాయి.
సర్టిఫైడ్ కాపీల నుంచి...
చికెన్ వ్యర్థాల వ్యాన్ల వరకు...
నెలవారీ మామూళ్ల నుంచి...
బ్రోకర్ నెట్‌వర్క్‌ల వరకు...
ఇది కేవలం ప్రచారమా..?
లేక నిజంగానే ఒక పెద్ద వ్యవస్థ నడిచిందా..?
ఇప్పుడు ప్రజల్లో ఒక్కటే ప్రశ్న---
ఈ “చైతన్యం” వెనుక అసలు శక్తి ఎవరు..?
పెన్ పవర్ దర్యాప్తు కొనసాగుతుంది...

**ఎపిసోడ్ -8**

**గతంలో తాడేపల్లిగూడెంలో ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో గా చేసినా ఓ వ్యక్తి తో బాదంపప్పు చాలా డీల్స్ చేశాడట... మళ్లీ ఆ వ్యక్తిని ఎమ్మార్వో గా తాడేపల్లిగూడెం రప్పించేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారట ఆ వ్యక్తి వస్తే మన బాదంపప్పు పంట పండినట్టేనట...ఇంతకీ ఎవరు ఆ వ్యక్తి ... ఏంటా కదా చూడండి రేపటి ఎపిసోడ్ -8 లో**

**తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ లో అధికారుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులు ఎవరైనా ఉంటే... నేరుగా పెన్ పవర్ కార్యాలయంలో ఈ నెంబర్ ను సంప్రదించండి :9059465965**

# ఈ ముసుగు ఎవరిది..?

**ఒకప్పుడు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితమైన వేదికలు... ఇప్పుడు రాజకీయ శక్తి ప్రదర్శనలకు కేంద్రాలుగా మారుతున్నాయా..? మూడు కీలక నియోజకవర్గాల్లో వరుసగా జరుగుతున్న భారీ సభలు, కోట్ల వ్యయాలు, పెరుగుతున్న జనసమీకరణ ఇప్పుడు కొత్త అనుమానాలకు దారి తీస్తున్నాయి.**
**ఆధ్యాత్మిక సేవ పేరుతో ప్రారంభమైన ఈ ప్రయాణం... భవిష్యత్తు రాజకీయ రంగ ప్రవేశానికి వేసుకుంటున్న బలమైన పునాదా..? “సేవా కార్యక్రమాలా..? లేక రాజకీయ వ్యూహమా..?” అన్న ప్రశ్న ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారింది.**

**పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ నెట్వర్క్ తూర్పుగోదావరి జిల్లా నుంచి మే 20:**

ఒకప్పుడు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితమైన వేదికలు...
ఇప్పుడు రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారుతున్నాయా..?
భారీ సభలు...
లక్షల రూపాయల ఖర్చులు...
వందలాది అనుచరులు...
ప్రత్యేక కాన్వాయ్‌లు...
మూడు కీలక నియోజకవర్గాల్లో వరుస కార్యక్రమాలు...
ఇవన్నీ ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో కొత్త రాజకీయ చర్చకు దారి తీస్తున్నాయి.
“ఇది నిజంగా ఆధ్యాత్మిక సేవేనా..? లేక రాజకీయ భవిష్యత్తుకు వేసుకుంటున్న బలమైన పునాదా..?”
అనే ప్రశ్న ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ఆధ్యాత్మిక వేదికలపై పెరుగుతున్న రాజకీయ నీడలు
ప్రారంభంలో భజనలు... పూజలు... సేవా కార్యక్రమాలుగా మొదలైన ఈ కార్యక్రమాలు... ఇప్పుడు భారీ రాజకీయ సమావేశాలను తలపించే స్థాయికి చేరుకున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.
కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సభల్లో భారీ స్టేజ్‌లు, ఎల్ఈడి స్క్రీన్‌లు, ప్రత్యేక వాహన కాన్వాయ్‌లు, వందలాది వాలంటీర్లు కనిపించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలకు దారి తీస్తోంది.
“సాధారణ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఇంత భారీ ఏర్పాట్లు ఎందుకు..?”
అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.
మూడు నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ ఎందుకు..?
స్థానిక రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం...
కొన్ని నియోజకవర్గాల్లో వరుసగా కార్యక్రమాలు నిర్వహించడం




వెనుక స్పష్టమైన వ్యూహం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ఒక ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాలు...
మరో ప్రాంతంలో విరాళాల పంపిణీ...
ఇంకొక ప్రాంతంలో భారీ ఆధ్యాత్మిక సభలు...
ఈ వరుస కార్యక్రమాల ద్వారా ఒక ప్రత్యేక మద్దతు వర్గాన్ని నిర్మించుకునే ప్రయత్నం జరుగుతోందా అన్న చర్చ జోరుగా సాగుతోంది.
సేవా కార్యక్రమాలా..? లేక మాస్ మొబిలైజేషన్ వ్యూహమా..?
స్థానికంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో వేలాది మంది హాజరవుతున్నారని చెబుతున్నారు.
ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం...

**అనుచర బృందాల సమీకరణ...**

ప్రచార సామగ్రి భారీగా వినియోగించడం...
ఇవన్నీ కేవలం ఆధ్యాత్మిక సేవల కోసమేనా..? లేక భవిష్యత్ రాజకీయ రంగ ప్రవేశానికి ముందస్తు ప్రణాళికలో భాగమా..? అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.
ప్రసంగాల్లో రాజకీయ సంకేతాలా..?
కొన్ని సభల్లో జరుగుతున్న ప్రసంగాలు కూడా ఇప్పుడు వివాదానికి కేంద్రంగా మారుతున్నాయి.
ఆధ్యాత్మిక అంశాల కంటే రాజకీయ అంశాలపైనే ఎక్కువగా మాట్లాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
“వ్యవస్థ మారాలి...”
“రాజ్యాధికారం రావాలి...”
“ప్రజల పాలన రావాలి...”
వంటి వ్యాఖ్యలు సభల్లో వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.
ఈ వ్యాఖ్యలు కేవలం ప్రేరణాత్మక ప్రసంగాలా..?
లేక రాజకీయ సంకేతాలా..?
అనే చర్చ ఇప్పుడు బహిరంగంగా సాగుతోంది.
విరాళాల పంపిణీపై కొత్త ప్రశ్నలు
కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఆర్థిక సహాయాలు, విరాళాలు అందిస్తున్నారనే ప్రచారం కూడా కొత్త అనుమానాలకు దారి తీస్తోంది.
ప్రజల్లో ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్నలు:
ఈ నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి..?
విరాళాల పంపిణీకి అధికారిక లెక్కలున్నాయా..?
ట్రస్ట్ ద్వారా జరుగుతున్నాయా..?
లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతోంది..?
అనే అంశాలపై స్పష్టత కోరుతున్నారు.
ఆధ్యాత్మిక ప్రభావం తర్వాత రాజకీయ ఎంట్రీనా..?
రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం...
ముందుగా ఆధ్యాత్మిక ప్రభావాన్ని పెంచుకుని... తర్వాత రాజకీయంగా రంగ ప్రవేశం చేయాలనే వ్యూహం ఉండొచ్చని చెబుతున్నారు.
ప్రజల్లో మద్దతు వర్గాన్ని నిర్మించుకుని...
సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పెంచుకుని...
తర్వాత రాజకీయంగా ప్రత్యక్షమయ్యే ఫార్ములా దేశంలో అనేక చోట్ల ఇప్పటికే కనిపించిందని వారు గుర్తు చేస్తున్నారు.
ప్రజల్లో ఒక్కటే ప్రశ్న
“ఇది నిజంగా సేవా కార్యక్రమమా..?”
“లేక రాజకీయ భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమా..?”
అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో బహిరంగ చర్చగా మారింది.
ప్రస్తుతం మూడు నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణామాలు...
భారీ వ్యయాలు...

**సభల్లో వినిపిస్తున్న రాజకీయ సంకేతాలు...**

ఇవన్నీ ఇప్పుడు మరింత అనుమానాలకు దారి తీస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**పెన్ పవర్ పరిశోధన కొనసాగుతుంది...**

ఈ వ్యవహారానికి సంబంధించిన మరిన్ని కీలక అంశాలు...
ఆర్థిక లావాదేవీలు...
రాజకీయ సంబంధాలు...
అధికార వర్గాలతో ఉన్న అనుబంధాలు...

**ఎపిసోడ్ - 4లో మరిన్ని సంచలన విషయాలతో ముందుకు రానుంది పెన్ పవర్..!**

# ఆత్మకూరు పట్టణం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సరికొత్త మాస్టర్ ప్లాన్ : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





కావలి: పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్ ) మే:20 నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌పై నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా చర్చించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు పట్టణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టణంలో రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్ల కనెక్టివిటీ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, ఆధునిక డ్రెయినేజ్ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మాస్టర్ ప్లాన్ రూపొందించాల నీ అధికారులకు సూచించారు రామనారాయణరెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు సమానంగా అభివృద్ధి చెందేలా అవసరాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టణ విస్తరణ, పెరుగుతున్న జనాభా అవసరాలు, భవిష్యత్ ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దీర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# నిఘా నీడలో నెల్లూరు





కావలి : పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్ ): మే :20 జిల్లా పోలీసు కార్యాలయం, నెల్లూరు తేది: 20 : 05.2026. జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల, IPS ఆదేశాల మేరకు, నేరాల నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘా నిర్వహిస్తున్నారు. పట్టణం, శివారు ప్రాంతాలు మరియు క్రైమ్ ప్రోన్ ఏరియాలలో డ్రోన్ కెమెరాలతో రాత్రిపూట నిఘా ఉంచి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, ఈవ్ టీజింగ్, దొంగతనాలు వంటి నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి డ్రోన్ పర్యవేక్షణ చేపడుతూ,


చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద విషయాలను గమనిస్తే 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రసన్న తిరుపతి గంగమ్మకు వైభవంగా శ్రీవారి సారె.

## --రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## --విశ్వరూప దర్శనానికి పోటెత్తిన భక్తజనం.





తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మే 20. చిత్తూరు జిల్లా కుప్పంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీవారి సారెను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే ఈ జాతరలో అమ్మవారికి టిటిడి తరఫున శ్రీవారి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు.రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ముఖ్యమంత్రివర్యులు అమ్మవారిని ప్రార్థించారు. అంతకుముందు టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి టీటీడీ శ్రీవారి సారెను ముఖ్యమంత్రి దంపతులకు అందజేశారు.ఏడాదికి ఒక్కసారే కల్పించే అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తి పరవశంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ శాంతారామ్, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, టీటీడీ అర్చకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# సత్యవతి భౌతికయానికి నివాళులర్పించిన.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..





కావలి: పెన్ పవర్( స్టాఫ్ రిపోర్టర్ ) మే :20 కావలి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కీ.శే. యం.వి.నారాయణ సతీమణి శ్రీమతి మువ్వల సత్యవతి మంగళవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి పట్టణంలోని వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే సత్యవతి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా సత్యవతి సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కావాలి అంటే పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, స్థానిక నాయకులు, న్యాయవాదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# మహిళలకు రక్షణ కల్పించేందుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగం





కావలి పెన్ పవర్:( స్టాఫ్ రిపోర్టర్) మే 20 దగదర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి యాప్ వినియోగంపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ సూచనల మేరకు రూరల్ సర్కిల్ సీఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కావలి సబ్ డివిజన్ శక్తి టీమ్ చేపట్టారు. శక్తి యాప్ ఉపయోగాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, పోలీసులకు ఎలా సమాచారాన్ని చేరవేయగలరో వివరించారు. యాప్‌లో ఉన్న భద్రతా ఫీచర్లు, ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థ, లొకేషన్ షేరింగ్ వంటి సౌకర్యాలను ప్రదర్శిస్తూ మహిళలకు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐ శివ శంకర్ మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం రూపొందించిన ఈ యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందడానికి ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మహిళలు ఆసక్తిగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహిళలకు, విద్యార్థినులకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరమని భద్రతకు ఎంతో మేలు చేస్తాయని మహిళలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ సర్కిల్ సీఐ శివ శంకర్, దగదర్తి ఎస్సై జంపానికి కుమార్,శక్తి టీం ఎస్ఐ గోపీచంద్, దగదర్తి మండల డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, ఏపీఎం లలిత పాల్గొన్నారు.

# నెల్లూరులో మెడికల్ షాప్ లు బంద్ విజయవంతం..




కావలి : పెన్ పవర్ :( స్టాఫ్ రిపోర్టర్ ) మే:20 హక్కుల సాధన కోసం ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు మే 20న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు దీనిలో భాగంగానే నెల్లూరు జిల్లాలో కూడా నెల్లూరు జిల్లా డ్రగ్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు..ఆన్లైన్ మందుల విక్రయాలను నిలిపేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రించి నకిలీ మందుల అమ్మకాలను నివారించాలనే డిమాండ్లతో బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# ఏపీఐఐసీ పరిశ్రమలకు భూసేకరణ.

## --ఎకరాకు రూ.28 లక్షల నష్టపరిహారం అందిస్తాం.

## --రైతులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుంది.

## --విద్యార్హత కలిగిన వారికి ఉద్యోగాలు కల్పిస్తాం.

## --జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్.



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మే 20 సత్యవేడు మండలంలోని ఇరుగుళం, కొల్లడం, పెద్ద ఈటీపాకం గ్రామాలలో ఏపీఐఐసీ పరిశ్రమల అభివృద్ధి కోసం జరుగుతున్న భూసేకరణలో భాగంగా పలు గ్రామాల రైతులతో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్రరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రైతులతో భూసేకరణ, నష్టపరిహారం, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......సత్యవేడు మండలంలోని ఇరుగుళం, కొల్లడం, పెద్ద ఈటీపాకం గ్రామాలలో ఏపీఐఐసీ పరిశ్రమల అభివృద్ధి కోసం జరుగుతున్న భూసేకరణలో భాగంగా రైతులకు ఎకరాకు రూ.28 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. రైతులు ప్రభుత్వానికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించేలా నిర్ణయం తీసుకుందని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా భూముల్లో ఉన్న మామిడి చెట్లు, ఇతర వృక్షాలు, బోర్‌వెల్లు, షెడ్లు, గోడలు, కట్టడాలు మరియు ఇతర స్థిరాస్తులకు ప్రత్యేక అంచనాల ప్రకారం అదనపు పరిహారం కూడా చెల్లిస్తామని తెలిపారు. భూ పరిహారం, అదనపు పరిహారంతో జత చేస్తే పెద్ద మొత్తంలో రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా భూములు ఇచ్చిన రైతుల పిల్లల్లో ఉన్నత విద్యను అభ్యసించిన వారికి శ్రీ సిటీ పరిధిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు.రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాలా వారికి అండగా ఉంటుందన్నారు. భూసేకరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఏపీఐఐసీ ద్వారా చేపడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరగడానికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి మరియు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం రెండింటినీ రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు.శ్రీసిటీ ఏర్పాటుతో ఆ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. తడ, సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు ప్రాంతాలు గతంతో పోలిస్తే వేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు, మౌలిక వసతులు ఏర్పాటు అయ్యి ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు.గతంలో కూడా రైతులు సహకరించి శ్రీసిటీ అభివృద్ధికి భూములు ఇచ్చారని, ఆ సహకారంతోనే ఈరోజు రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా శ్రీసిటీ ఎదిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం పారిశ్రామిక అభివృద్ధికి రైతులు సహకరిస్తే భవిష్యత్తులో వారి పిల్లలకు, యువతకు మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.రైతులు తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, వెబ్‌ల్యాండ్ రికార్డులు మరియు ఇతర ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. నష్టపరిహారం విషయంలో అభ్యంతరాలు ఉన్న రైతులు చట్టబద్ధంగా ఆర్బిట్రేషన్‌కు వెళ్లే అవకాశం ఉందని వివరించారు. ముందుగా పరిహారం స్వీకరించి తరువాత ఆర్బిట్రేషన్ దాఖలు చేసుకోవచ్చని కలెక్టర్ వివరించారు.కోర్టు కేసులు, చట్టపరమైన ప్రక్రియలు ఉన్నప్పటికీ ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయని, రాళ్లకుప్పం ప్రాంతానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలు పరిష్కారమైన ఆ ప్రాంతంలో కూడా భూ సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ, రైతుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి స్పందించిన జిల్లా కలెక్టర్ గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సత్యవేడు తహసీల్దార్ శివప్రసాద్, ఇరుగుళం, కొల్లడం, పెద్ద ఈటీపాకం గ్రామాల వీఆర్వోలు, భూసేకరణ విభాగ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోరా ?

## కార్పొరేట్ పాఠశాలలకు అండగా విద్యాశాఖ అధికారులు ?
## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ ఆరోపణ

పలమనేరు,పెన్ పవర్, మే 20, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న శ్రీచైతన్య టెక్నో ప్రైవేటు పాఠశాలపై సంబంధిత విద్యాశాఖాధికారి చర్యలు తీసుకోరా? లేక మీరే దొడ్డిదారిన అనుమతిచ్చి కార్పొరేట్ పాఠశాలలకు అండగా ఉన్నారా? అని ప్రశిస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ ఆరోపించారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఎదుట అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ..

విద్యారంగం వ్యాపారంగా మారిపోవడం ఎంతో ప్రమాదకరమని, ముఖ్యంగా కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపడం మంచిది కాదన్నారు. ప్రస్తుతం శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో విద్యా సంవత్సరం మొదలవ్వకుండానే వాళ్ళు ఇష్టానుసారంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని వాటి గురించి విద్యాశాఖ అధికారులకు విన్నవిస్తే విద్యాసంవత్సరం మొదలవ్వకపోయినా అడ్మిషన్లు చేసుకోవచ్చని విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్పొరేట్ పాఠశాలలలో అధిక ఫీజులను వసూలు చేస్తూ ప్రభుత్వ నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నిర్ణయాన్ని పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం వల్ల సాధారణ మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే ఈ అధిక ఫీజుల వసూలును నిలిపివేసి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఫీజులు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను ఆకర్షించడం పూర్తిగా తప్పని అన్నారు. అధికారిక అడ్మిషన్ షెడ్యూల్‌కు ముందే ప్రవేశాలు ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులను గందరగోళానికి గురి చేయడం అనైతికమని చెప్పారు. ఈ విధమైన ముందస్తు అడ్మిషన్లను వెంటనే రద్దు చేసి, ప్రభుత్వ మార్గదర్శకాలకు కట్టుబడి వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. యూనిఫాం, పాఠ్యపుస్తకాల విషయంలో కూడా స్కూల్ యాజమాన్యం బలవంతపు విధానాలు అనుసరిస్తోందని ఆయన ఆరోపించారు. తల్లిదండ్రులను ఒకే చోట కొనాలని ఒత్తిడి చేయడం ద్వారా అధిక ధరలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇది పూర్తిగా అన్యాయమని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. బలవంతపు విక్రయాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించలేకపోతే విద్యార్థులను అవమానించడం, ఒత్తిడి చేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అమానుష చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో




పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి విద్యా రంగంలో జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అమాన్, అమాంశ్,సమీర్,అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన బంగారం ధరలు -- చోరీల ముప్పు : సిఐ ఎం.మురళీకృష్ణ



సూళ్లూరుపేట (తిరుపతి) : పెన్ పవర్ మే 20: ఆలయాలకు వచ్చే యాత్రికులు, పరిశ్రమల కార్మికులు జాగ్రత్త వహించాలనీ, అంతరాష్ట్ర సరిహద్దుల్లో నిఘా ముమ్మరం చేశామని, మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరగడంతో దొంగలకు ఇవి సులభమైన లక్ష్యాలుగా మారాయని, ఈ నేపథ్యంలో బంగారు దుకాణాల యజమానులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ మీడియాకు తెలిపారు. ఆంధ్ర-తమిళనాడు అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన సూళ్ళూరుపేట, తడ పరిసరాల్లో చోరీల నివారణకు, ప్రజల ఆస్తుల రక్షణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు భద్రతా చర్యలను వెల్లడించారు. సరిహద్దు ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల దొంగల ముఠాల కదలికలు ఉండే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా సూళ్ళూరుపేట పరిసరాల్లోని ప్రముఖ ఆలయాలకు వచ్చే యాత్రికులు, మహిళలు తమ బంగారు ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే తడ, శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతాల్లోని వివిధ పరిశ్రమలకు షిఫ్టుల వారీగా డ్యూటీలకు వెళ్లి వచ్చే కార్మికులు, ఉద్యోగులు రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు స్వీయ రక్షణ చర్యలు పాటించాలని బుధవారం పత్రికా ముఖంగా కోరారు.

24 గంటల సీసీటీవీ నిఘా

ప్రతి బంగారు దుకాణంలో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, కనీసం 90 రోజుల ఫుటేజ్ బ్యాకప్ ఉండేలా చూడాలనీ, దుకాణాలకు ఆధునిక అలారం సిస్టమ్స్, సెన్సార్ డోర్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవడంతో పాటు రాత్రి వేళల్లో సమర్థులైన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.

పెద్ద మొత్తంలో నగదు లేదా బంగారాన్ని వేరే ప్రాంతాలకు తరలించే సమయంలో ముందస్తుగా స్థానిక పోలీసుల సహకారం తీసుకోవాలి. బంగారం కొనుగోలు, అమ్మకాల సమయంలో కస్టమర్ల పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు నమోదు చేయాలి. షాపు సిబ్బంది ఐడీ ప్రూఫ్‌లను కూడా పక్కాగా భద్రపరచాలి. పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల వ్యాపారులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా ఆన్‌లైన్ లావాదేవీలను నమ్మకూడదని స్పష్టం చేశారు. సరిహద్దు దాటి వచ్చే అంతరాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా ఉంచేందుకు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరం చేశామని సీఐ తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సీఐ ఎం.మురళీకృష్ణ మీడియా ద్వారా పిలుపునిచ్చారు.

# బోర్ పాయింట్ పరిశీలించిన చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మే 20. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని ఏడవ వార్డు ఖాజానగర్ లో నూతనంగా వేసిన బోర్ పాయింట్ ను పరిశీలించిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అనంతరం అక్కడ స్థానిక నాయకులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు... త్వరలో నే నూతన డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని, స్థానికులు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇనమల చినబాబు, వైస్ చైర్మన్ ఏరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి , టౌన్ ఆర్గనైజర్ సెక్రెటరీ సుభాని, బుచ్చిరెడ్డిపాలెం పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సంధాని, బుచ్చిరెడ్డిపాలెం పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ అక్తర్ పాల్గొన్నారులి.....

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు -- పరిస్థితి విషమం





వీకోట (చిత్తూరు) : పెన్ పవర్ మే 20: మండల పరిధిలోని ఏడుచుట్ల కోట సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు వివరాలు .... నాయకనేరి కొత్తూరుకు చెందిన యువరాజ్ (35) బైక్ పై వీకోటకు వెళుతుండగా, ప్రమాదవశాత్తు ఏడుచుట్ల కోట్ల వద్ద నడిచి వెళ్తున్న మురుగేష్ (40) అడ్డు రావడంతో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మురుగేష్ యువరాజులు ఇద్దరూ కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు చికిత్స నిమిత్తం ఇద్దరిని 108 వాహనంలో వీకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రథమ చికిత్స అనంతరం వీరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పం మెడికల్ కళాశాలకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఈస్ట్ సీఐగా శ్రీనివాసులు బాధ్యతలు.




తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మే 20. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐగా వి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ కి చెందిన శ్రీనివాసులు. కర్నూలు జిల్లాలో పలు స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించారు. ప్రమోషన్ పొంది సీఐగా కర్నూలు జిల్లాలో విధులు నిర్వహించారు. ఎమ్మిగనూరులో విధులు నిర్వహిస్తున్న సిఐ తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. సీఐగా బుధవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ చేరుకుని బాధ్యతలు తీసుకున్న అయన సిబ్బందితో పోలీస్ స్టేషన్ వివరాలను ఆరా తీశారు. సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసుల విధుల్లో కఠినంగా సిబ్బందితో తెలిపినట్టు తెలిసింది.

# ఆన్లైన్ మందుల అమ్మకాలు నిలిపివేయాలి



విశాఖ : పెన్ పవర్ మే 20: కెమిస్టుల సమాఖ్య ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం నగరంలోని దాదాపు అన్ని మందుల దుకాణాలు మూసివేసి నిరసన తెలిపారు. విశాఖపట్నం డిస్ట్రిక్ట్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్ సమీపంలోని వాచ్ హౌస్ కూడలి వద్ద నుంచి కలెక్టరేట్ వరకు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం డిస్ట్రిక్ట్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. సీతారామయ్య, కార్యదర్శి వి. రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ ఆన్ లైన్ మందులు అమ్మకాలను నిలిపివేయాలి అన్నారు. ఈ విధానం నిబంధనలకు విరుద్ధం అన్నారు. కరోనా సమయంలో ఆన్ లైన్ మందుల అమ్మకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అనుమతులను రద్దు చేయాలన్నారు. నకిలీ మందులు అమ్మకాలను నిలిపివేయాలన్నారు. కార్పొరేట్ సంస్థలు మందులపై ఇస్తున్న అధిక డిస్కౌంట్ లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నగర వ్యాప్తంగా సుమారు 1500 మందుల దుకాణాలను మూసివేసి ఒక్కరోజు సమ్మెలో పాల్గొనడం జరిగిందని, ప్రభుత్వం తగు న్యాయం చేయకపోతే, భవిష్యత్తులో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

# కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

## కార్మిక సంక్షేమ శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్...







విజయవాడ, పెన్ పవర్, మే, 20, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిలో కార్మికులు, యాజమాన్యాన్ని రెండు కళ్లలా భావిస్తూ సమతుల్యంగా ముందుకు సాగుతోందని కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళా క్షేత్రం లో శ్రమ శక్తి, ఉత్తమ యాజమాన్య పురస్కారాల ప్రధానోత్సవం-2026 కార్యక్రమానికి కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్మికుల సంక్షేమం, భద్రత, ఉపాధి, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఒక కార్మికుడు పని కోసం యాజమాన్యం వద్దకు వెళ్తే తన ప్రాణాలను వారి చేతిలో పెట్టి వెళ్తున్నట్టేనని భావించి, యాజమాన్యాలు పూర్తి భద్రతా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, భవన నిర్మాణ కార్మికులకు అమలులో ఉన్న పథకాలను రద్దు చేసి వారి జీవనోపాధిని దెబ్బతీశారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" మరియు "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానాలతో పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తోందన్నారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడంతో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు గతంలో నిలిచిపోయిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వివాహ కానుకగా ?20,000, ప్రసూతి సహాయంగా ?20,000, సహజ మరణ సహాయంగా ?60,000, అంత్యక్రియల ఖర్చులకు ?20,000 అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా "లేబర్ అడ్డాస్" ఏర్పాటు చేసి ఉపాధి, విశ్రాంతి, వాష్‌రూమ్, భోజన, శిక్షణ సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రూ.250 కోట్లతో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి, అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, విశాఖపట్నంలో ఆధునిక ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 కొత్త ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీలలో కార్మికుల భద్రత కోసం యూనివర్సిటీలతో ఎంఓయూలు కుదుర్చుకొని థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో జీరో యాక్సిడెంట్స్ లక్ష్యంగా ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్మికుడు, యాజమాన్యం రెండూ బలోపేతం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. సంక్షేమం, నైపుణ్యం, ఉపాధి, ఆరోగ్యం, గౌరవం అనే ఐదు స్తంభాలపై రాష్ట్ర కార్మిక రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న కార్మికులు, ఉత్తమ యాజమాన్యాలకు మంత్రి అభినందనలు తెలియజేశారు. మే డే సందర్భంగా ఇవ్వాల్సిన అవార్డులను ఇప్పుడు అందిస్తున్నామని.. ప్రతి కార్మికుడు గౌరవంగా జీవించేలా, ప్రతి కుటుంబం భద్రంగా ఉండేలా, ప్రతి యువకుడికి ఉపాధి లభించే "స్వర్ణాంధ్రప్రదేశ్" నిర్మాణానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, యాజమాన్యాలు ఒకే నాణానికి ఉన్న రెండు పార్శ్వాల వంటివారని, వీరిద్దరి మధ్య సమన్వయం ఉన్నప్పుడే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని మంత్రి పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినకార్మికులకు, ఆదర్శవంతమైన యాజమాన్యాలకు పురస్కారాలను మంత్రి, వివిధ కార్పొరేషన్ ఛైర్మెన్లు, కలెక్టర్లు సంయుక్తంగా అందించారు.

కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ కార్యదర్శి ఎమ్. వి. శేషగిరిబాబు మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంలో లేబర్ కోడ్స్ దృష్ట్యా, డిపార్ట్‌మెంట్ లో అనేక మార్పులను తీసుకురావడం జరిగిందన్నారు. సాఫ్ట్ వేర్ పరంగా, లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు కార్మిక శాఖ చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ-శ్రమ్ , బీవోసీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలను మరింత విస్తృతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్మిక శాఖ తరపున సంక్షేమ పథకాలను అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని కార్యదర్శి శేషగిరి బాబు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వి. మల్లిఖార్జున రావు (బాబ్జి), ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సలహా కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘు రామరాజు, ఏపీ కార్మిక సంక్షేమ బోర్డు ఉపాధ్యక్షుడు జి. వెంకట శివుడు యాదవ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినాకర్, కార్మిక శాఖ కమిషనర్ గంధం చంద్రుడు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియుజిల్లా మేజిస్ట్రేట్ డా॥జి.లక్ష్మీశ, పాల్గొన్నారు..

# జీవితంలో మరపురాని అనుభవంగా ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థుల ఢిల్లీ పర్యటన....ఎమ్మెల్యే గళ్ళా మాధవి..





గుంటూరు, పెన్ పవర్, మే, 20, ఢిల్లీ పర్యటన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జీవితంలో మరపురాని అనుభవంగా నిలుస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరులోని ఎస్‌కేబీఎం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఢిల్లీ విద్యా విహారయాత్రను ఏర్పాటు చేస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, విద్యావేత్తలు, దాతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎయిర్ పోర్టుకు విద్యార్థులు ప్రత్యేక బస్సులో బయల్దేరి వెళ్లారు. ఈ బస్సును ఎమ్మెల్యే గళ్ళా మాధవి,కలెక్టర్ సాయి కాంత్ వర్మ జెండా ఊపి పంపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఇలాంటి అరుదైన అవకాశాన్ని పొందడం గర్వంగా ఉందని విద్యార్థులు తెలిపారు. మాట నిలబెట్టుకున్న నాయకురాలు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఢిల్లీకి పంపించడం గళ్ళా మాధవి నాయకత్వానికి నిదర్శనమన్నారు. ప్రజల్లో ఉండే నాయకురాలిగా ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం సాధారణమే కానీ, వాటిని కార్యరూపంలోకి తీసుకురావడం చాలా అరుదు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఢిల్లీకి పంపించడం గొప్ప సందేశం" అని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను భావ విప్లవ నాయకుడు"గా అభివర్ణించిన ఆయన, ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. సమసమాజ నిర్మాణానికి విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో కూడా నాణ్యమైన విద్య సాధ్యమే. కలెక్టర్ సాయి కాంత్ వర్మ జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ, "ప్రైవేట్ పాఠశాలలకే మంచి ఫలితాలు వస్తాయి" అనే అభిప్రాయాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెరిపివేశారని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధ్యమేనని ఈ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించిన కలెక్టర్, తాను ఐటీ రంగంలో ఉన్నత స్థాయిలో పనిచేసి తరువాత సివిల్ సర్వీసెస్‌లోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. "మీరు కూడా పెద్ద కలలు కనాలి. సాధించే వరకు ఆగకూడదు" అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఢిల్లీ పర్యటనకు పంపిస్తూ ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పర్యటన విద్యార్థుల జీవితాల్లో తొలి చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో మార్పుకు నారా లోకేష్ ఆలోచనలే కారణంశీ ఎమ్మెల్యే గళ్ళా మాధవిలి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ప్రభుత్వ బడుల్లో ఈ స్థాయి మార్పు రావడానికి ప్రధాన కారణం నారా లోకేష్ ఆలోచనలే" అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్" ద్వారా ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా గుర్తించి, మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బందికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అభిప్రాయం మారాలి" -- మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు వెనుకబడినవారే" అనే అభిప్రాయాన్ని మార్చే దిశగా ఈ కార్యక్రమం ముందడుగుగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

దాతల సహకారంతో ఢిల్లీ టూర్


ఢిల్లీ పర్యటనకు సంబంధించిన విమాన టికెట్లను ఎల్వీఆర్ అండ్ సన్స్ ఎల్వీఆర్ క్లబ్ అధినేత వెంకటేశ్వరరావు స్పాన్సర్ చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ట్రాన్స్‌పోర్ట్, వసతి, భోజనం తదితర సౌకర్యాలను భ్రమర ట్రస్ట్ అధినేత గళ్ళా రామచంద్రరావు అందిస్తున్నారని వెల్లడించారు. అలాగే కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించి రాష్ట్రపతి భవన్, పార్లమెంట్ తదితర ప్రదేశాల సందర్శనకు అవసరమైన అపాయింట్‌మెంట్లు ఏర్పాటు చేశారని తెలిపారుచారిత్రక ప్రదేశాల సందర్శన

విద్యార్థులు ఢిల్లీలో రాష్ట్రపతి భవన్, పార్లమెంట్, రెడ్ ఫోర్ట్, ఇండియా గేట్, వార్ మెమోరియల్, మహాత్మా గాంధీ ఘాట్ వంటి చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ పర్యటన విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, పెద్ద లక్ష్యాలపై అవగాహన పెంపొందిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, గళ్ళా రామ చంద్ర రావు, డాక్టర్ నిమ్మల శేషయ్య, దేగల ప్రభాకర్, మల్లె ఈశ్వర్, ఆళ్ల హరి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్





భట్టిప్రోలు, పెన్ పవర్. మే, 20: దేశవ్యాప్తంగా నేడు మెడికల్ షాపులు బంద్ చేస్తున్న నేపథ్యంలో ఈ మేరకు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్‌తో పాటు ఆంధ్ర డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపునిచ్చాయి. ఈ మేరకు భట్టిప్రోలు లోని మెడికల్ షాపులు పూర్తిగా బంద్ చేసి,షాపు యజమానులు బందులో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రసన్న లక్ష్మి, శ్రీనివాసరావులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఈ-ఫార్మసీల నిర్వహణ,ఆన్‌లైన్‌లో యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా విక్రయించడం,ఏఐతో నకిలీ ప్రిస్క్రిప్షన్ల సృష్టి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మూరి మురళి సూర్య ప్రకాష్ రావు(మురళి),బూర్లే రూపేష్ కుమార్, అరుణకుమార్,మూర్తి,మద్దుల మల్లికార్జునరావు, కోట తాండవ కృష్ణ, మద్దుల శీను తదితరులు పాల్గొన్నారు.

# పేట పట్టణంలోని జనాభా గణన :

## మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 20 : చిలకలూరిపేట: పట్టణ ప్రజలందరికీ పట్టణంలో జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ రెండు విడతలుగా సాగనుంది. ప్రస్తుతం మొదటి విడతలో భాగంగా కుటుంబ సర్వే మరియు ఇళ్ల గణన ప్రక్రియ జరుగుతోంది. అనంతరం, మార్చి 2027 లో కుల గణన లేదా పాపులేషన్ జనాభా గణన నిర్వహించడం జరుగుతుంది. పట్టణంలోని ప్రజలందరూ ఈ జనాభా గణనలో తప్పనిసరిగా పాల్గొని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కమిషనర్ పి శ్రీహరి బాబు కోరారు. పట్టణంలోని అద్దె ఇళ్లలో ఉంటున్న వారైనా, లేదా ఇతర ఏ విధానంలో నివసిస్తున్న వారైనా సరే.. ప్రతి ఒక్కరూ జనాభా లెక్కల్లో తమ పేర్లను నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. గతంలో ఎవరైనా 'సెల్ఫ్ఎన్యుమరేషన్' స్వయం నమోదు చేసుకుని ఉంటే, ఎన్యుమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు దానికి సంబంధించిన ఐడీ ని వారికి అందించాలి. ఆ ఐడీని సిబ్బంది సిస్టమ్‌లో ఎంటర్ చేయగానే మీ వివరాలు ఆటోమేటిక్‌గా అప్‌డేట్ అవుతాయి. ఈ సర్వే ప్రక్రియలో ప్రజల నుంచి బ్యాంక్ అకౌంట్ నంబర్, ఆధార్ నంబర్, లేదా పాన్ కార్డ్ నంబర్ వంటి ఎటువంటి వ్యక్తిగత మరియు సున్నితమైన సమాచారాన్ని సిబ్బంది అడగరని, కాబట్టి వాటిని ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కుటుంబ పెద్ద పేరును సేకరించి, మీ ఇంటి పరిస్థితులకు సంబంధించిన దాదాపు 33 చిన్న చిన్న ప్రశ్నలను మాత్రమే అడుగుతారు. కేవలం ఐదు నిమిషాల్లోనే ఒక ఇంటికి సంబంధించిన జనాభా లెక్కల సేకరణ పూర్తవుతుంది. పట్టణాల అభివృద్ధికి బడ్జెట్ విడుదల కావాలన్నా, లేదా భవిష్యత్తు కోసం ఏదైనా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నా ఈ జనాభా లెక్కలు చాలా కీలకం. కావున, పట్టణ ప్రజలందరూ సహకరించి, జనాభా లెక్కల సేకరణ కోసం మీ ఇంటికి వచ్చే మా సిబ్బందికి ఖచ్చితమైన వివరాలను అందించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కమిషనర్ కలిసిన మాజీ కౌన్సిలర్స్



నరసరావుపేట, పెన్ పవర్ మే 20: పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కపిలవాయి శివప్రసాద్ ఆధ్వర్యంలో నరసరావుపేటకు కొత్తగా వచ్చిన మొదటి మహిళా మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ని మాజీ కౌన్సిలర్లు అందరూ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో జరుగుతున్నా పరిణామాలను ముచటించారు. గత పది సంవత్సరముల నుండి నరసరావుపేటకి మున్సిపల్ ఎలక్షన్స్ జరగకుండా ఉండటం వలన నరసరావుపేట మున్సిపాలిటీకి వచ్చే నిధులు అందటం లేదని, అతి త్వరలో కోర్టు కేసులు పరిష్కారం చేసి నరసరావుపేట మున్సిపల్ ఎలక్షన్స్ జరపవలసినదిగా వారిని కోరడం జరిగినది. అదేవిధంగా నరసరావుపేటలో శానిటేషన్ గురించి వార్డుల విభజన గురించి చర్చించటం జరిగిందన్నారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందిచారు అన్నారు. అదే విధంగా మునిసిపల్ డెవలప్మెంట్ కోసం రాజకీయ నాయకులు పురపాలకులు మునిసిపాలిటీ ప్రజలు సహకారం తనకు ఉండాలని కోరడం జరిగినది అని చెప్పారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కపిలవాయి శివప్రసాద్ తోపాటు బిజెపి మాజీ కౌన్సిలర్ వల్లపు కృపారావు, ఏలూరు సుబ్బారెడ్డి,ల చల్లా శ్రీనివాసరావు,షేక్ సుభాని, పెనుగొండ వెంకటేశ్వర్లు, కొల్లం శెట్టి శ్రీనివాసరావు, సిటీ కేబుల్ బాబు, చాముండేశ్వరి, ఎస్ఎస్ఎన్ కాలేజీ ఎన్సిసి రాజు, మన్ సూర్ మొదలగువారు 22 మంది మాజీ కౌన్సిలర్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కొత్త జనాభా విధానం రాష్ట్ర భవిష్యత్తుకు మేలు

## అభిప్రాయ సేకరణకు ప్రజలు సహకరించండి

### నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట, పెన్ పవర్ మే 20: రాష్ట్రంలో తగ్గుతున్న జననాల రేటును అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రాష్ట్ర భవిష్యత్తుకు దోహదపడుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనే కుటుంబాలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ప్రతిపాదించినట్లు మూడవ సంతానానికి రూ.30,000, నాల్గవ సంతానానికి రూ.40,000 కాన్పు సమయంలో అందజేస్తారని సీఎం ప్రకటించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత జనాభా పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. 2023 లెక్కల ప్రకారం ఏడాదికి 6.70 లక్షల మంది మాత్రమే జన్మిస్తున్నారు. సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్, టీ ఎఫ్ ర్ )1.5కి పడిపోయింది. సుస్థిర ప్రగతికి ఇది 2.1 ఉండాలి. 60 ఏళ్లు దాటిన వారు ప్రస్తుతం 10 శాతం ఉండగా, 2047 నాటికి 23 శాతానికి చేరుకుంటారని తెలిపారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడుకున్నాం. కానీ ఇప్పుడు జనాభాను పెంచాల్సిన అవసరం వచ్చింది. రాష్ట్రంలో 57 శాతం జంటలు ఒకరితోనే ఆగిపోతున్నారు. ముగ్గురు పిల్లల్ని కనే వారు కేవలం 9 శాతం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళలో కూడా టోటల్ ఫెర్టిలిటీ రేట్ 2.1 కంటే తక్కువగా ఉందని అన్నారు, అదే బీహార్‌లో 3.0, ఉత్తరప్రదేశ్‌లో 2.3గా ఉందని వివరించారు. ఈ అసమతుల్యత దీర్ఘకాలంలో మానవ వనరులపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ విధానం ప్రస్తుతం ముసాయిదా దశలో ఉందని, నెల రోజుల పాటు ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాత ప్రభుత్వం తుది మార్గదర్శకాలు విడుదల చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యం నెరవేరాలంటే యువశక్తి అవసరం ఉందన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందుకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయానికి ప్రజలంతా సహకరించాలని, తమ సూచనలు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు.

# ప్రభుత్వ ,స్వచ్ఛంద సంస్థల,తల్లిదండ్రుల సమష్టి బాధ్యతే పిల్లల అభివృద్ధికి మూలం..సిస్టర్ నీరజ..




గుంటూరు, పెన్ పవర్, మే, 20, తాడేపల్లి మండలం బ్రాహ్మానందపురం ఏరియాలో బుధవారం స్థానిక సచివాలయం నందు ప్రభుత్వ,ప్రభుత్వేతర,హెల్త్ సిబ్బందితో జాయింట్ డిస్కర్షన్ ఏర్పాటు చేయటం జరిగింది.గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థవారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిస్టర్ నీరజ మాట్లాడుతూ పిల్లల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం,ప్రభుత్వేతర తల్లీదండ్రుల పాత్రచాలా కీలకమైనదని,బాలలకు రక్షణ,విద్య, మరియు అభివృద్ధిని అందించడానికి భారత ప్రభుత్వం రాజ్యాంగ పరమైన హక్కులు, ప్రత్యేక చట్టాలు,మరియు సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి (యు.ఎన్. సి.ఆర్.సి) చేసిన ప్రతిపాదనలకుఅనుగుణంగా, ప్రతి బిడ్డకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు అందేలా చూడడం,ఉచిత నిర్బంధ విద్యహక్కుచట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ప్రాథమిక విద్య అందేలా చూడటం,బాల బాలికలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టడానికి పోక్సో చట్టం" 2012 మరియు బాల కార్మిక వ్యవస్థను నిరోధించడానికి ప్రత్యేక చట్టాల గురించి తెలుసుకొని అర్హులైన వారికి తెలియజేయాలని ఎవరి పరిధిలో వారు కృషి చేయాలని అన్నారు. తరువాత అత్తోట పోతురాజు మాట్లాడుతూ భారతదేశంలో పిల్లల రక్షణ కోసం అనేక రకాల చట్టాలు ఉన్నాయి, అయినా బాలల సంరక్షణ అనేది సామాజిక అభివృద్ధిలో ఒక కీలక అంశంగా విస్తృతంగా ఆమోదం పొందుతోందని క్షేత్రస్థాయిలో తగినంత మానవ వనరుల సామర్థ్యం లేకపోవడం, నాణ్యమైన,పునరావాస సేవలు అందుబాటులో లేకపోవడంవల్ల ఈ చట్టాలను అమలు చేయడంలోనే అసలు సవాలు ఉందని దీని ఫలితంగా, లక్షలాది మంది పిల్లలు హింస, దుర్వినియోగం మరియు దోపిడీకి గురయ్యే ప్రమాదంలో ఉన్నారని దీనిని సమష్టి కృషితో మాత్రమే ఎదుర్కోగలం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం, ఆషా వర్కర్స్ సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పారా జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ప్రియాంకదాస్ ఎంపిక

విజయనగరం : పెన్ పవర్ మే 20: బెంగుళూరు వేదికగా జూన్ 8 నుండి 10 వరకు జరుగబోయే జాతీయ స్థాయి పారా స్విమ్మింగ్ (ఈత ) పోటీలకు పార్వతీపురంకు చెందిన పారా స్విమ్మర్ ప్రియాంక దాస్ ఎంపికైందని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.దయానంద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమెకు అభినందనలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 15న కాకినాడలో జరిగిన 8వ రాష్ట్ర జూనియర్, సబ్ జూనియర్ పారా స్విమ్మింగ్ పోటీలకు జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారులు హాజరు కాగా ప్రియాంక దాస్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించడంతో జాతీయ పోటీలకు ఎంపికయ్యిందని తెలిపారు. చినజీయర్ స్వామి ట్రస్ట్ కు చెందిన నేత్ర విద్యాలయంలో చదువుతున్న ప్రియాంక దాస్ వారి ప్రోత్సాహంతో క్రీడల్లోనూ రాణించడం విశేషమని అన్నారు.

# అధిక ఉష్ణోగ్రతలపై అప్రమత్తంగా ఉండాలి..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..



విజయవాడ, పెన్ పవర్, మే, 20, జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలు, హీట్‌వేవ్ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఈ మేరకు ఆయనిక్కడ ఓ ప్రకటనలో తెలియజేశారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఒకవేళ బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే తలకు టోపీ, గుడ్డ లేదా గొడుగు ఉపయోగించడంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, మజ్జిగ వంటి వాటిని వెంట తీసుకెళ్లాలన్నారు. శరీరంలో నీరసం రాకుండా తరచూ మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. వేసవి తీవ్రత కారణంగా హీట్‌స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున తలనొప్పి, తల తిరగడం, అధిక చెమటలు, అలసట, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. చిన్నారులను ఎండలో ఆడనివ్వకుండా చూడాలని, కార్మికులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు తరచూ విరామాలు తీసుకుంటూ నీరు తాగాలని సూచించారు. రైతులు, నిర్మాణ కార్మికులు, ట్రాఫిక్ సిబ్బంది వంటి వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు హీట్‌వేవ్ పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు...

# జలధార పనుల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, మే, 20, విజయవాడ రూరల్ మండలంలోని పాతపాడులో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న జలధార పనులను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, శ్రామికుల హాజరు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శ్రమకు గౌరవం కల్పిస్తూ పారపట్టి మట్టితీశారు. పనుల్లో పాల్గొంటున్న శ్రామికులతో మాట్లాడి వారికి అందుతున్న వేతనాలు, తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలపై ఆరా తీశారు. వేసవి తీవ్రత దృష్ట్యా శ్రామికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పని ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడేలా ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా గ్రామాల్లో చెరువుల అభివృద్ధి, కాలువల శుభ్రపరిచే పనులు, మట్టి పనులు, పచ్చదనం పెంపు కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పని దినాల కల్పన, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించడానికి సంబంధించిన అంశాల్లో నిర్దేశించిన నెలవారీ, త్రైమాసిక, వార్షిక లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సగటు వేతనం రూ. 307 ఉపాధి హామీ శ్రామికులకు అందేలా ప్రణాళిక ప్రకారంప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. నీటి భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జలధార కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి, డ్వామా క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు...

# ఎండలపై అప్రమత్తం కావాలి -- వారం రోజుల పాటు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి : మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 20 : చిలకలూరిపేట : రానున్న వారం రోజుల పాటు ఎండల తీవ్రత విపరీతంగా ఉండబోతోందని, పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో హెచ్చరించారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు తమ రోజువారీ పనులను ఉదయం 10 గంటల లోపే ముగించుకోవాలని ఆయనసూచించారు. అత్యవసరమైతే తప్ప అనవసరమైన పనుల కోసం మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని, సాయంత్రం వేళ చల్లబడిన తర్వాతే పనుల కోసం బయటకు రావాలని కోరారు.ఒకవేళ అనివార్య కారణాల వల్ల ఎండలో బయటకు రావలసి వస్తే ఖచ్చితంగా గొడుగులు ధరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకునేందుకు ఎలక్ట్రోలైట్ వాటర్, మజ్జిగ, కొబ్బరిబొండాల నీళ్లతో పాటు చలవచేసే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని ఆయన తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో చలివేంద్రం


ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం కార్యాలయ ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్లు కమిషనర్ శ్రీహరి బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. పట్టణ ప్రజలందరూ ఈ వారం రోజుల పాటు తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

# ఉద్యాన పంటల సాగుతో, రైతులకు ఆర్థిక స్థిరత్వం.. రాష్ట్రానికి ఆదాయం : ప్రత్తిపాటి

ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీల సద్వినియోగంతో, తక్కువ పెట్టుబడి, శ్రమతో ఉద్యాన పంటలతో అధిక లాభాలు : ప్రత్తిపాటి

అధిక ఉష్ణోగ్రతలు.. వర్షాలు.. వర్షాభావ పరిస్థితుల్ని తట్టుకొనే పండ్లు, పూలతోటలు, ఆయిల్ పామ్ సాగుతో కర్షకుల కష్టానికి తగ్గ ప్రతిఫలం : ప్రత్తిపాటి

ప్రభుత్వం ఏర్పాటు చేసే కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ-మార్కెటింగ్ సౌకర్యాలతో అమ్మకం సమస్యల నుంచి రైతులకు విముక్తి : ప్రత్తిపాటి




చిలకలూరిపేట , పెన్ పవర్, మే 20 : చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుపెంపుపై దృష్టి సారించడం వల్ల, రాష్ట్రంతో పాటు.. రైతాంగానికి లబ్ధి కలుగుతుంది. సంప్రదాయ వ్యవసాయ విధానాలతో నష్టాల పాలవుతున్న రైతులకు ఉద్యాన పంటలసాగు తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందనే చెప్పాలి. ముఖ్యంగా. చిన్న, సన్నకారు రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి తప్పకుండా మెరుగు పడుతుంది. దాంతో పాటే రాష్ట్ర వ్యవసాయరంగం గణనీయమైన పురోగతి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఉద్యాన పంటల సాగులో ఇప్పటికే దేశంలో ముందంజలో ఉన్న రాష్ట్రం... రాయలసీమతో పాటు.. ఆయా పంటల సాగుకు అనువైన ఇతర ప్రాంతాలను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు మరిన్ని చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం దిశగా తీసుకుంటున్న చర్యలు తప్పక సత్ఫలితాలనిస్తాయి. పండ్లు, పూల తోటలు, ఆయిల్ పామ్ వంటి భిన్నమైన పంటల సాగుతో రైతులకు ప్రత్యక్షంగా అనేక లాభాలు చేకూరుతాయి. తక్కువ ఖర్చు.. స్వల్ప పెట్టుబడితో సంప్రదాయ పంటలకంటే అధిక ఆధాయం రైతులు పొందవచ్చు. ఎక్కువ ఎండలు. అధిక వర్షాలు.. వర్షాభావ పరిస్థితులను తట్టుకొని నిలకడైన ఉత్పత్తిని అందించడంలో ఉద్యాన పంటలది ఎప్పుడూ పైచేయే. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన నీటి భద్రత చర్యలకు ఈ తరహా పంటల సాగు మరింత మేలు చేస్తుంది. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఉద్యాన పంటలతోనే సాధ్యమవుతుంది. ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతులతో రైతులకు మునుపెన్నడూ చూడని లాభాలు సొంతమవుతాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ-మార్కెటింగ్ సౌకర్యాలతో పంట ఉత్పత్తుల అమ్మకం సమస్యలు, దళారుల దోపిడీ నుంచి రైతులకు విముక్తి లభిస్తుంది. సాగుదారులకే కాకుండా .. అదనపు ఉపాధి అవకాశాల లభ్యతతో నిరుద్యోగులు, బడావ్యాపారులతో పాటు..చిన్నాచితకా వర్తకులకు అదనపు ప్రయోజనాలు లభిస్తాయి.

పండ్లతోటల సాగుతో.. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందుతాయి.

ఇప్పటికే ఆయిల్ పామ్ సాగులో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా ఉంది. చిత్తూరు, కడప, అనంతపురం, ఏలూరుతో పాటు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఈ సాగు అధికంగా ఉంది. దీన్ని మరింత పెంచడంతో పాటు.. ఉద్యాన సాగులో ప్రధానమైన పండ్ల తోటల పెంపకం విరివిగా సాగులోకి వస్తుంది. మామిడి, అరటి, బొప్పాయి. సపోటా, నిమ్మ, దానిమ్మ, జామ, బత్తాయి, కొబ్బరి అవకాడో, రేగు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటల సాగుతో, ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించి, వారి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడిన ప్రధాన రాష్ట్రంగా ఏపీ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుంది. రాష్ట్ర రైతాంగం ఉద్యాన శాఖ సూచనలు, సలహాలు, శిక్షణను అమలు పరిచే దిశగా వెంటనే అడుగులు వేయాలి. ప్రభుత్వం ఉద్యాన సాగుకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలతో పాటు, మైక్రోఇరిగేషన్ విధానాలపై లభించే భారీ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్త పండ్ల తోటల సాగు.. నర్సరీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో ఉత్తమ ఫలితాల సాధనతో తెలుగు రైతులు, దేశ రైతాంగానికే స్ఫూర్తినిచ్చేవారిగా నిలవాలి. నీటి ఎద్దడి అధికంగా ఉండే పల్నాడు జిల్లా రైతాంగం ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రాష్ట్ర వ్యవసాయ శాఖ, ముఖ్యంగా ఉద్యాన శాఖ అందిస్తున్న అవకాశాల సద్వినియోగంపై ప్రతి రైతూ ప్రత్యేక దృష్టి పెట్టాలి.అని ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

# ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవం సందర్భంగా 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం: డాక్టర్ చిగురుపాటి రామారావు



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 20 : చిలకలూరిపేట: గత నాలుగు సంవత్సరాలుగా రామారావు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న గుండె వైద్య నిపుణులు డాక్టర్ చిగురుపాటి రామారావు మాట్లాడుతూ, మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన కుమారుడు ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ఈ నెల 29వ తేదీ శుక్రవారం చిలకలూరిపేటలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కంటి శుక్లాల (క్యాటరాక్ట్) సమస్యలకు మాత్రమే పరిమితమైన సేవలను ఈసారి మరింత విస్తృత స్థాయిలో అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్‌తో పాటు కంటికి సంబంధించిన పలు క్లిష్ట సమస్యలకు సైతం నిపుణులైన వైద్యులచే ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందించనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా లక్ష రూపాయలకు పైగా ఖర్చయ్యే అత్యాధునిక వైద్య చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం ఈ శిబిరం ప్రత్యేకత అని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందిస్తున్న సేవలు అభినందనీయమని డాక్టర్ చిగురుపాటి రామారావు కొనియాడుతూ, ఆయనకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అధిక ఉష్ణోగ్రతలపై అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ



నరసరావుపేట, పెన్ పవర్ మే 20: వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ ఒక ప్రగటనలో తెలిపారు. సంజన సింహ మాట్లాడుతూ, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ప్రజలు బయటకు వెళ్లకుండా ఉండాలని ఆమె తెలిపారు. ఎండ తీవ్రత తగ్గేవరకు తాగునీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. హీట్‌స్ట్రోక్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, కూడళ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఇతర రద్దీ ప్రాంతాలలో తగినంత త్రాగునీటి ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. శీతలీకరణ షెల్టర్లు మరియు నీడ ఏర్పాట్లు, అవసరమైన చోట చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్కులు మరియు ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని, నీటి కొరత ఎక్కువగా ఉండే నివాస ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

# పాడి పరిశ్రమ వలన రైతులకు మేలు.




భట్టిప్రోలు, పెన్ పవర్.మే,20, పాడి పరిశ్రమను ప్రస్తుత పరిస్థితులలో రైతులు లాభవంతంగా నిర్వహించుకునే విధంగా తగిన మెలకువలు పాటించాలని హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి నాగ అప్పారావు ఉన్నారు.బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ని హెరిటేజ్ డైరీ వారి సౌజన్యంతో స్థానిక శ్రీ వెంకటేశ్వర పాల సేకరణ కేంద్రం వద్ద రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్లాంట్ మేనేజర్ జొన్న నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగ అప్పారావు మాట్లాడుతూ రైతులకు వాటి పరిశ్రమ"భీమా" వంటిదన్నారు.1992లో తోలుతగా హెరిటేజ్ డైరీ ని స్థాపించడం జరిగిందన్నారు. భట్టిప్రోలు లోని ప్లాంటును 2002 డిసెంబర్ 29న ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలోని 15 రాష్ట్రాలలో డైరీ విస్తరించిందన్నారు. నిత్యం18 లక్షల లీటర్ల పాలు సేకరించటం జరుగుతున్నదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ పాల అవసరాలు మెండుగా ఉన్న నేపథ్యంలో రైతన్నలు పాడి పరిశ్రమ ను అభివృద్ధిపరిచి ఆర్థికంగా మెరుగుపడాలన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు.హెరిటేజ్ డైరీ డాక్టర్ నీలేష్ పశువులకు"దానా" వినియోగం,పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మినరల్ మిక్చర్, పశువుల దానా, కాల్షియం వినియోగాల గురించి వివరించారు.ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఎకరాల వరిగడ్డి వామి ని కోల్పోయిన డొక్కు సాంబశివరావుకు, కుంచె వెంకటేశ్వరరావు వ్యక్తిగతంగా అందించిన ఆర్థిక సాయంను నాగ అప్పారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాకేష్,ఆపరేటర్ హేమర్తి కిషోర్, రాజశేఖర్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి మౌనిక...

**కర్నూలు మే 20, పెన్ పవర్:**
నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి. మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. భూమా మౌనిక రెడ్డి రాకతో నంద్యాల, ఆళ్లగడ్డ పాలిటిక్స్ మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. సోదరి అఖిలప్రియతో కలిసి పని చేస్తారా లేక స్వతంత్రంగా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటారా అన్నది వేచి చూడాలి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఈ నెల 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్' పద్ధతిలో టీడీపీ మహానాడు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు' ఈనెల 27, 28 తేదీల్లో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా 'హైబ్రిడ్' (వర్చువల్ ఌ ఫిజికల్) పద్ధతిలో జరగబోతోందని టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు 37 మహానాడులు విజయవంతంగా జరిగాయని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, మొదట ఈ మహానాడును నెల్లూరులో భారీ ఎత్తున నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశామని, నెల్లూరులో జరిగి ఉంటే దాదాపు 7 వేల బస్సులు, వేలాది కార్లు, ట్రక్కులు వచ్చేవని అన్నారు. అయితే, అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో వాహనాల సంఖ్యను తగ్గించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ, దేశంలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరతను దృష్టిలో ఉంచుకుని, ఈ నిర్ణయాన్ని ఏపీలోనూ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావించారని అన్నారు. అందుకే నెల్లూరు కాకుండా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్చువల్ హైబ్రిడ్ విధానమే సరైనదని ఆయన అభిప్రాయపడ్డారు. నారా లోకేశ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు ఇదే కావడంతో అందరిలోనూ భారీ ఆసక్తి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఆయన నేతృత్వంలోనే అట్టహాసంగా జరగబోతోందని తెలిపారు. "మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఈనెల 27, 28 తేదీలలో జరిగే ఈ ప్రధాన వేడుకలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. కోవిడ్ సమయంలోనూ ఇదే విధంగా రెండు మహానాడులను విజయవంతంగా నిర్వహించాం. ఇప్పుడు కూడా అదే తరహాలో ఫీల్డ్ లెవెల్‌లో అన్ని క్లస్టర్లలో స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నాం. మండలానికి రెండు క్లస్టర్లు, పెద్ద మండలాల్లో మూడు క్లస్టర్ల చొప్పున విభజించాం. ప్రతి క్లస్టర్‌లో పార్టీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు కలిపి దాదాపు 300 మంది ఒకేచోట కూర్చుని మంగళగిరి లైవ్ కార్యక్రమాలను వీక్షిస్తారు. ఉదాహరణకు సర్వేపల్లి నియోజకవర్గంలో 12 క్లస్టర్లు ఉన్నాయి. అక్కడ దాదాపు 4 వేల మందికి రెండు రోజుల పాటు అక్కడే భోజన వసతులు కల్పిస్తూ, సాయంత్రం వరకు మహానాడును వీక్షించేలా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నాం. దీనివల్ల ఫీల్డ్ లెవెల్ కార్యకర్తలకు స్పష్టమైన సందేశం వెళ్తుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో అనేక సానుకూల మార్పులు వచ్చాయి. గత వైసీపీ హయాంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాచి, అరాచకాలు, దుర్మార్గాలు, దోపిడీలకు పాల్పడ్డారు. కూటమి పాలనలో వాటన్నింటికీ అడ్డుకట్ట పడింది. ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు, చట్టాలకు అనుగుణంగా నడుచుకుంటున్నారు" అని తెలిపారు. పెట్టుబడులు వరదలా వస్తున్నాయని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, లోకేశ్ నిరంతర ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి అండ తోడవ్వడంతో రాష్ట్ర అభివృద్ధికి సరికొత్త బాటలు పడ్డాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండేళ్లలోనే లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. అనేక పరిశ్రమలు స్థాపించబడటంతో యువతకు మెండుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.

రాష్ట్రంలో ఇదొక కొత్త ట్రెండ్ కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ఏ పార్టీ అయినా రాష్ట్ర బాగు గురించే ఆలోచించాలని సూచించారు. కానీ, వైసీపీ మాత్రం విధ్వంసానికి మారుపేరుగా నిలిచిందని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు "ఇక్కడ పెట్టుబడులు పెట్టొద్దు" అంటూ దొంగ మెసేజ్‌లు పంపి ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నాం కదా అని రాష్ట్రం నాశనమవ్వాలని కోరుకునే ఏకైక పార్టీ ఒక్క వైసీపీ మాత్రమేనని ధ్వజమెత్తారు. ఇలాంటి దుర్మార్గపు రాజకీయాలను తామెక్కడా చూడలేదని సోమిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణపై ఈ మహానాడులో మొత్తం 19 తీర్మానాలను ప్రవేశపెట్టబోతున్నట్లు చెప్పారు.

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినవి: 13 తీర్మానాలు
2. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినవి: 4 తీర్మానాలు
3. అండమాన్ అలయన్స్‌కు సంబంధించినవి: 1 తీర్మానం
4. రాజకీయ తీర్మానం : 1 తీర్మానం

ఈ తీర్మానాలపై తీర్మానాల కమిటీ సభ్యులు రెండు రోజుల పాటు క్షుణ్ణంగా చర్చించి ఫైనల్ చేశారు. పొలిట్ బ్యూరో సభ్యుల ఆమోదం అనంతరం, ఈనెల 27, 28 తేదీలలో వీటిని మహానాడు వేదికగా అధికారికంగా ప్రవేశపెట్టడం జరుగుతుందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

## టెట్రా ప్యాక్‌లలోని వోడ్కాపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

టెట్రా ప్యాక్‌లు, సాచెట్ల వంటి గుర్తించలేని ప్యాకేజీలలో మద్యం అమ్మకాలను నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు కేంద్రం స్పందనను కోరింది. ఇటువంటి ప్యాకేజింగ్ వినియోగదారులను తప్పుదోవ పట్టించి, మైనర్ల మద్యపానాన్ని ప్రోత్సహించగలదని పిటిషన్‌దారు పేర్కొన్నారు. కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ అనే లాభాపేక్షలేని సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం కేంద్రానికి, పలు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖలకు నోటీసులు జారీ చేసింది. టెట్రా ప్యాక్, సాచెట్లలో వోడ్కా విక్రయాలు వినియోగదారులను తప్పుదారి పట్టిస్తాయని, మైనర్లను మద్యం వైపు ప్రోత్సహించే అవకాశం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ సంస్థ తరఫున లాయర్ విపిన్ నాయర్ వాదనలు వినిపిస్తూ, అలాంటి అనేక మద్యం ఉత్పత్తుల ప్యాకింగ్‌పై సరైన హెచ్చరికలు ఉండటం లేదని కోర్టుకు తెలిపారు. అవి పండ్ల రసాలను పోలి ఉండేలా ప్యాక్ చేస్తున్న సందర్భాలు ఉన్నట్లు తెలిపారు. అలాంటి ప్యాకేజీలలో మద్యం అమ్మకాలను నిషేధిస్తూ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే విధమైన విధానాన్ని రూపొందించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు ఈ అభ్యర్థనను పరిశీలించింది. ప్యాకింగ్ తప్పుదోవ పట్టించేలా ఉందంటూ కేంద్రం, రాష్ట్రాల్లోని ఎక్సైజ్ విభాగాలకు నోటీసులు జారీ చేసింది.

# రోడ్డు పక్కన తాటి ముంజలను ఆస్వాదించిన చంద్రబాబు, భువనేశ్వరి..

- మొదటి పేజి తరువాయి
ఈరోజు కుప్పం పర్యటనకు వెళ్తున్న క్రమంలో, రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న వ్యక్తుల వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా కారు దిగి, వారి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, అక్కడే నిలబడి ఎంతో ఆప్యాయంగా తింటూ ముచ్చటించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ అరుదైన క్షణాన్ని చంద్రబాబు ఎక్స్ వేదికగా పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది" అంటూ ఆయన రాసుకొచ్చారు. ఈ సందర్భంగా తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం దంపతులు అడిగి తెలుసుకున్నారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలపై స్థానికులు ప్రశంసలు కురిపించగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

- మొదటి పేజి తరువాయి
లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది. దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని మంత్రి ప్రశంసించారు.

కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ, జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారని, ఎన్ రోల్ కానివారు 14,840 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు అసలు ఎన్‌రోల్ కానివారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2789 మంది ఉన్నారని తెలిపారు.

### ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలి

ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్ పై మంత్రి లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెంట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్ లో టీచర్ అటెండెన్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్లను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

### బాల్యవివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల పట్ల మంత్రి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో జీఎఫ్ఎల్ఎన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉందని, ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్ లో కూడా చిత్తూరు వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. చిత్తూరుకు తమిళనాడు, బెంగళూరు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలుచోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృష్టికేంద్రీకరిస్తామని చెప్పారు.

### ఏఎస్ఆర్ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటాం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. హైస్కూల్స్ లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని, దీనిపైనా దృష్టిపెట్టాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ, అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ.. జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.

### స్లిప్ టెస్ట్ అటెండెన్స్ పై దృష్టిపెట్టాలి

ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ.. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.

### విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించాలి

పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్ లోడ్స్ పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటింగ్ లో హైస్కూల్స్ ఎక్కువగా 3స్టార్ రేటింగ్ లో ఉండటం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాలన్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్ పై దృష్టిసారించినట్లు చెప్పారు.

### కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం

కర్నూలు జిల్లా ఫలితాల పట్ల మంత్రి లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో భయానక పరిస్థితులు చూశానని, కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్స్ పై ఎక్కువ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, టీచర్, స్టూడెంట్స్ అటెండెన్స్ లో జిల్లా వెనుకబడి ఉందని చెప్పారు.

### మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుంది

పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుందని, ఇందుకు గల కారణాలను మంత్రి లోకేష్ ఆరా తీశారు. జిల్లాలో జీఎఫ్ఎల్ఎన్ ఇంప్రూవ్ మెంట్ కు ఇంకా అవకాశం ఉందని, దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ముస్తాబు కార్యక్రమాన్ని ప్రశంసించారు. డీఈవో పి.బ్రహ్మజీ రావు స్పందిస్తూ.. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉందని చెప్పారు. త్వరలో 6వేల మంది విద్యార్థులతో కోలాటం కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

### అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టిపెట్టండి

పశ్చిమ గోదావరి జిల్లాలో అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టికేంద్రీకరించాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టూడెంట్-టీచర్ రేషియో బాగుందని ప్రశంసించారు. డీఈవో నారాయణ స్పందిస్తూ.. ప్రైమరీ స్కూల్స్ లో టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారిస్తామని చెప్పారు. డోర్ టూ డోర్ ప్రచారంలో లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృషిపెడతామని తెలిపారు. తిరుపతి జిల్లాకు చెందిన ఎస్జీటీ వాణి, అనంతపురం జిల్లా డీఈవో మోహన్ కృషిని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

### వరంగల్ జంట హత్యల కేసు.. నిందితుడికి మరణశిక్ష

వరంగల్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక పాశవిక జంట హత్యల కేసులో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జె. మైత్రేయి నిందితుడికి మరణశిక్ష విధిస్తూ చారిత్రాత్మక తీర్పు వెలువరించారు. 2024 జూలై 10 అర్ధరాత్రి వేళ, చెన్నారావుపేట మండలం చింతల తండాలో జంట హత్యల ఘటన చోటుచేసుకుంది. గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు (బన్నీ), తండాకు చెందిన దీపికను ప్రేమ వివాహం చేసుకున్నాడు.

అయితే నాగరాజు ప్రవర్తన నచ్చక దీపిక పుట్టింటికి వచ్చేయడంతో, తన భార్యను దూరం చేశారనే పగతో నాగరాజు కక్ష పెంచుకున్నాడు. అర్ధరాత్రి వేళ కత్తితో దీపిక కుటుంబంపై విచక్షణా రహితంగా దాడి చేయగా.. ఆమె తల్లి సుగుణ అక్కడికక్కడే, తండ్రి శ్రీను ఆసుపత్రి మార్గమధ్యంలో మృతి చెందారు. తీవ్ర గాయాలైన దీపిక, ఆమె సోదరుడు మదన్ ప్రాణాలతో బయటపడ్డారు. నెక్కొండ సీఐ శ్రీనివాస్ పక్కా సాక్ష్యాధారాలతో చార్జిషీట్ దాఖలు చేయగా, బాధితుల తరఫున స్పెషల్ పీపీ బృందాదేవి వాదించారు. నిందితుడి చర్య అత్యంత పాశవికమైనదని, సమాజంలో ఇలాంటి నేరగాళ్లకు జీవించే హక్కు లేదని స్పష్టం చేస్తూ.. నిందితుడు నాగరాజుకు మరణించే వరకు ఉరిశిక్ష అమలు చేయాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు... పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత

తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ల, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల

ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# పాక్‌పై చారిత్రక సిరీస్ విజయం.. డబ్ల్యూటీసీ స్టాండింగ్స్‌లో భారత్‌ను దాటేసిన బంగ్లాదేశ్

- పాకిస్థాన్‌పై టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించిన బంగ్లా
- వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్‌ను అధిగమించి ఐదో స్థానానికి చేరిక
- ఆరో స్థానానికి పడిపోయిన టీమిండియా.. ఎనిమిదో స్థానంలోనే పాకిస్థాన్
- పాకిస్థాన్‌పై స్వదేశంలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు సిరీస్ విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శనతో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. సిల్హెట్ వేదికగా జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి, రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయంతో ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2027 స్టాండింగ్స్‌లో బంగ్లాదేశ్ అనూహ్యంగా భారత్‌ను వెనక్కి నెట్టి ఐదో స్థానానికి ఎగబాకింది.

ఈ గెలుపుతో బంగ్లాదేశ్ విన్-లాస్ పర్సంటేజ్ 58.33 శాతానికి చేరుకుంది. దీంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. మరోవైపు ఇప్పటివరకు 9 టెస్టులాడి 4 విజయాలు, 4 ఓటములు, ఒక డ్రాతో 48.15 శాతం పాయింట్లతో ఉన్న టీమిండియా ఆరో స్థానానికి పడిపోయింది. ఈ సిరీస్‌లో ఓటమితో పాకిస్థాన్ ఎనిమిదో స్థానంలోనే కొనసాగుతోంది. ఈ ఏడాది భారత్ ఇప్పటివరకు ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు. త్వరలో ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్టు ఆడనున్నా, అది డబ్ల్యూటీసీ సైకిల్‌లో భాగం కాదు.

ఇవాళ మ్యాచ్ చివరి రోజు ఆట ప్రారంభమైన కొద్దిసేపటికే బంగ్లాదేశ్ బౌలర్లు పాకిస్థాన్ ఇన్నింగ్స్‌కు ముగింపు పలికారు. 437 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 316/7తో ఐదో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన పాకిస్థాన్, మరో 42 పరుగులు మాత్రమే జోడించి 358 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ (94) చివరి వరకు పోరాడినప్పటికీ, సెంచరీకి కేవలం ఆరు పరుగుల దూరంలో ఔటయ్యాడు. రిజ్వాన్ ఔటైన తర్వాత పాక్ ఇన్నింగ్స్ కుప్పకూలింది.

ఈ మ్యాచ్‌లో బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ 6 వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. చివరి రోజు రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ప్రమాదకరంగా మారుతున్న రిజ్వాన్‌ను షోరిఫుల్ ఇస్లామ్ ఔట్ చేయడంతో బంగ్లా విజయం ఖాయమైంది. పాకిస్థాన్‌పై స్వదేశంలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు సిరీస్ విజయం కావడం విశేషం. 2024లో పాకిస్థాన్ గడ్డపై 2-0తో సిరీస్ గెలిచిన బంగ్లా, ఇప్పుడు స్వదేశంలోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది.

# భారత టీ20 కెప్టెన్ రేసులో శ్రేయస్ అయ్యర్: రికీ పాంటింగ్

- మైదానంలో, వెలుపల అయ్యర్ ఎంతో మెరుగయ్యాడు
- అయ్యర్ ఆటతీరులో ఎంతో పరిణతి కనిపిస్తోంది
- సుదీర్ఘ టోర్నమెంట్‌లో ఫామ్ హెచ్చుతగ్గులు సహజం
- చివరి మ్యాచ్‌లో అయ్యర్ ఫామ్‌లోకి వస్తాడని నమ్మకముంది
- భారత జట్టులో అయ్యర్ లేకపోవడంపై పాంటింగ్ ఆశ్చర్యం




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టీ20 జట్టు తదుపరి కెప్టెన్ రేసుపై పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కేవలం జట్టులోకి పునరాగమనం చేయడమే కాకుండా.. సూర్యకుమార్ యాదవ్ తర్వాత భారత టీ20 జట్టుకు కెప్టెన్ అయ్యే అన్ని అర్హతలూ ఉన్నాయని పాంటింగ్ మద్దతు ప్రకటించాడు.

**రేసులో అయ్యర్**

భారత టీ20 కెప్టెన్సీ రేసులో శ్రేయస్ అయ్యర్ ముందున్నాడని రికీ పాంటింగ్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ టోర్నీ ప్రారంభంలో అయ్యర్ ఎంతటి నాణ్యమైన ఆటగాడో అందరం చూశామని గుర్తు చేశారు. ప్రస్తుతం మైదానం, వెలుపలా అతడు ఉన్న స్థితిని బట్టి చూస్తే కెప్టెన్సీకి సరైన ఎంపికగా కనిపిస్తున్నాడని అభిప్రాయపడ్డాడు.

**ఆటలో పరిణతి**

అయ్యర్ తన కెరీర్‌లో మునుపెన్నడూ లేనంత పరిణతి చెందిన ఆటగాడిగా మారాడని పాంటింగ్ కొనియాడాడు. ప్రస్తుతం అతడు తన ఆటపై పూర్తి నియంత్రణతో ఉన్నాడని చెప్పాడు. ఐపీఎల్ లాంటి సుదీర్ఘమైన లీగ్‌లో 14 మ్యాచ్‌ల పాటు ఒకే రకమైన స్థిరత్వాన్ని కొనసాగించడం ఎవరికైనా కష్టమేనని, వ్యక్తిగతంగానూ, జట్టుగానూ హెచ్చుతగ్గులు రావడం సహజమేనని అయ్యర్ ఇటీవలి పేలవ ఫామ్‌ను సమర్థించాడు.

**తిరిగి పుంజుకుంటాడు**

పంజాబ్ కింగ్స్ వరుస ఓటములతో ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లక్నోతో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో అయ్యర్ కచ్చితంగా పుంజుకుంటాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు. ఆఖరి మ్యాచ్‌లో అయ్యర్ నిలబడి భారీ స్కోరు సాధిస్తే.. జట్టు విజయం సాధించే అవకాశాలు మెరుగవుతాయన్నాడు. అయ్యర్ కెప్టెన్సీ శైలి కూడా ఈ సీజన్‌లో ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించాడు.

**సెలక్టర్ల నిర్ణయంపై ఆశ్చర్యం**

గత కొన్నేళ్లుగా టీమ్ఇండియా ఎంపికలో శ్రేయస్ అయ్యర్ పేరు లేకపోవడం తనను ఎప్పుడూ ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉందని పాంటింగ్ ఓపెన్‌గా చెప్పాడు. ఈ ఐపీఎల్ ప్రదర్శన తర్వాత సెలక్టర్లు కచ్చితంగా అయ్యర్ పేరును పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. కేవలం జట్టులోకి తీసుకోవడమే కాకుండా.. అతని పేరు పక్కన కెప్టెన్సీ ట్యాగ్ పెట్టడంపై కూడా ఆలోచన చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.

**కెప్టెన్సీకి సరైన సమయం**

భారత జట్టులోకి అంత తేలిగ్గా రీ-ఎంట్రీ ఇవ్వలేమని, భారీగా పరుగులు సాధిస్తేనే అది సాధ్యమవుతుందని పాంటింగ్ అంగీకరించాడు. అయితే అయ్యర్ ప్రస్తుతం తన వయసు, ఆట పరంగా కెరీర్‌లోనే అత్యుత్తమ దశలో ఉన్నాడని విశ్లేషించాడు. ఒకవేళ భారత టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అయ్యర్‌ను వరిస్తే.. అతడు ఆ అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుంటాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు.

# సూర్యవంశీపై లక్నో ఓనర్ గోయెంకా ప్రశంసలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ప్లే ఆఫ్ రేసులో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టుకు చెందిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 10 సిక్సర్లు, 7 ఫోర్లతో 93 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌కు ముగ్ధుడైన లక్నో ఫ్రాంచైజీ అధినేత సంజీవ్ గోయెంకా... స్టేడియం స్టాండ్స్‌లో స్వయంగా నిలబడి చప్పట్లతో వైభవ్‌కు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా, మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో ఈ యువ ఆటగాడితో ఆయన ప్రత్యేకంగా ముచ్చటించారు. "ఈ ప్రపంచం ఇప్పటికే అతనిలోని ప్రతిభను చూసింది.. ఈ దేశం అతనిలో గొప్ప భవిష్యత్తును చూస్తోంది.. అతని భుజాలపై ఉన్న బాధ్యతను మోయగల సమర్థత అతనికి ఉంది" అంటూ సంజీవ్ గోయెంకా ఎక్స్ వేదికగా కొనియాడారు. మ్యాచ్ అనంతరం వైభవ్‌తో గోయెంకా మాట్లాడిన దృశ్యాలను చూసి, సునీల్ గవాస్కర్ వంటి కామెంటేటర్లు సరదాగా 'గోయెంకా త్వరలోనే వైభవ్ కోసం వేలంలో భారీగా బిడ్ వేయబోతున్నారు' అని వ్యాఖ్యానించడం ఆసక్తికరంగా మారింది.

# 'జైలర్ 2' వాయిదాతో 'పెద్ది' రికార్డుల్ని ఇక ఆపేదెవరు?



జ్యోతి పూర్వాజ్ సొగసైన తెల్లని లేస్ లుక్‌లో స్టన్స్





బాక్సాఫీస్ రేసులో కొన్నిసార్లు విడుదల తేదీ మారితే అది కొందరికి ఆయాచిత వరంగా మారుతుంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో సరిగ్గా ఇదే జరగబోతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ లీడ్ రోల్‌లో నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన -జైలర్ 2- విడుదల తేదీ మారడం రామ్ చరణ్ -పెద్ది-కి ఆయాచితంగా కలిసి రానుంది. నిజానికి జైలర్ 2 చిత్రం జూన్ 12న విడుదల కావాల్సి ఉండగా.. తాజా సమాచారం ప్రకారం మేకర్స్ గణేష్ చతుర్థి పండుగ సెలవులను టార్గెట్ చేస్తూ సెప్టెంబర్ 11కి వాయిదా వేశారు. సన్ పిక్చర్స్ సంస్థ పక్కా బిజినెస్ స్ట్రాటజీతో పాన్-ఇండియా మార్కెట్‌ను కొల్లగొట్టేందుకు తీసుకున్న ఈ నిర్ణయం.. టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న -పెద్ది- చిత్రానికి ఒక ఊహించని మెగా అడ్వాంటేజ్‌గా మారబోతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదల కానున్న -పెద్ది- చిత్ర బృందానికి ఇది నిజంగా ఒక గొప్ప శుభవార్త అనే చెప్పాలి. ఎందుకంటే జూన్ 12న రావాల్సిన -జైలర్ 2- వాయిదా పడటంతో -పెద్ది- చిత్రానికి మొదటి వారం ముగిసిన తర్వాత కూడా రజనీకాంత్ లాంటి పెద్ద హీరోతో థియేటర్ల షేరింగ్ ముప్పు ఉండదు. పెద్దిని -ఉప్పెన- దర్శకుడు బుచ్చిబాబు సనా సరికొత్త -రా అండ్ రస్టిక్-యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌తో అంచనాలు స్కై హైకి చేరగా.. తమిళనాడులో రజనీకాంత్ సినిమా రేసులో లేకపోవడం వల్ల చెన్నై వసూళ్లతో పాటు తంబీల రాష్ట్రంలో -పెద్ది- భారీగా కలెక్షన్స్ కొల్లగొట్టేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ భారీ వాయిదా వల్ల -పెద్ది- చిత్రానికి జూన్ నెల అంతా బాక్సాఫీస్ వద్ద జీరో పోటీ వాతావరణం లభించనుంది. జూన్ చివరి వారంలో -మా ఇంటి బంగారం-, -లెనిన్- వంటి చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నా.. ఇండస్ట్రీ క్రేజ్ పరంగా గానీ, థియేటర్ల లభ్యత పరంగా గానీ అవి రామ్ చరణ్ రేంజ్‌కు పోటీగా నిలబడలేవని ట్రేడ్ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దీనివల్ల జూన్ నెల మొత్తం థియేటర్లలో చరణ్ వసూళ్ల కుమ్ముడు షురూ అయినట్టేనని విశ్లేషిస్తున్నారు. సోలో రన్‌లో లాంగ్ వీకెండ్స్ దొరకడం వల్ల ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు సెప్టెంబర్ 11న విడుదల కాబోతున్న -జైలర్ 2- చిత్రం కోసం సన్ పిక్చర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యూహాన్ని సిద్ధం చేసింది. సెప్టెంబర్ 14న వచ్చే వినాయక చవితి పండుగ సెలవులను ఉపయోగించుకుంటూ మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా వంటి ప్రధాన మార్కెట్లలో లాంగ్ హాలిడే వీకెండ్ అడ్వాంటేజ్ సాధించాలని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సీక్వెల్‌లో సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు లోకనాయకుడు కమల్ హాసన్, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, మాలీవుడ్ లెజెండ్ మోహన్‌లాల్, టాలీవుడ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వంటి దక్షిణాది దిగ్గజాలు నటిస్తుండటంతో ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఇదొక బిగ్గెస్ట్ క్రాస్‌ఓవర్ మూవీగా మారబోతోంది. వీరికి తోడు మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్ లీడ్ కేమియోల్లో కనిపించనుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.ఏదేమైనా -జైలర్ 2- వాయిదా నిర్ణయం వల్ల అటు రజనీకాంత్ చిత్రానికి భారీ పండుగ సెలవుల అడ్వాంటేజ్ దక్కనుండగా.. ఇటు జూన్ నెలలో సోలోగా వస్తున్న రామ్ చరణ్ -పెద్ది-కి తొలి పది రోజుల పాటు బాక్సాఫీస్ వద్ద తిరుగులేని కలెక్షన్ల వర్షం కురవడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకే ఒక్క రిలీజ్ డేట్ మార్పు టాలీవుడ్, కోలీవుడ్ బాక్సాఫీస్ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. పక్కా కమర్షియల్ హంగులతో సరికొత్త జోనర్‌లో బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న -పెద్ది- చిత్రం ఈ జూన్ లో ఎలాంటి పోటీ లేదుగనుక.. గోల్డెన్ పీరియడ్‌ను ఏ మేరకు వాడుకుని పాన్-ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.



జీ తెలుగు అప్సర అవార్డ్స్‌లో రెడ్ శారీ లుక్‌లో రాశి ఖన్నా స్టన్స్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965